# కర్మఫలం....!

అంతా అశాశ్వితం గనకనే యవ్వనమూ జీవనమూ వున్నప్పుడే అనుభవించాలి సుఖాల్ని

"ఈశరీరం అశాశ్వితం. క్షణభంగురమూ. అసహ్యమైన చీము నెత్తురుతో కూడిన మాంసపు ముద్ద-కాకులకో గెద్దలకో ఆహారంకావల్సిందే! ఎప్పుడో ఒకప్పుడు మట్టిలో కలిసే యీ జీవ బొమ్మనునమ్మి విర్రవీగే పురుషులు—చేసేపోకులు—అవస్తపడే ఆడవాళ్ళు— జాగ్రత్తపడే ప్రాణుల్ని చూస్తే నాకు నవ్వువస్తుంది. మోహ బాధలో పడి ప్రణయ జాడ్యంలో పాడై చివరికి చావడంతో సమాప్తి! ఎందుకొచ్చినపిచ్చి—ప్రణయతత్వమూ" అంటూ కుర్చీలో కూర్చున్న ఒక వృద్ధ జంబూకం అన్నాడు.

అవునుబాబు "వయసు మళ్లిన నీకు అలానే వుంటుంది. నవయావనంలో పల్లవులు తన్నేకాలంలో నీ వెలా వున్నావో జ్ఞాపకం తెచ్చుకో ఒక్కసారి" అని ఒక యువకుడన్నాడు.

అంతేకాదు "వృద్ధ నారీ పతివ్రత' అన్నట్టు యీ వృద్ధాప్యంలో వేదాంతచర్చ—వైరాగ్యశతకం, విరక్తి వుపన్యాసాలు కావాలని కోరుతుంది ఆవయసు." "అవునుమరి. అంతా అశాశ్వితం గనకనే యవ్వనమూ జీవనమూవున్నప్పుడే సుఖాల్ని అనుభవించాలిగా!" అన్నాడు యువకుడు నవ్వుతూ.

"సరేకాని మన వెంకటేశ్వర్లు సంగతి తెలుసా" అన్నాడు వృద్ధుడు.

"ఏమైందేమిటి?" అన్నాడు ఆతురతతో యువకుడు.

ఏమైందా? "వేదాంతు డయ్యాడు"

"అయితే అవాంతరమే వచ్చిందే వేదాంత వ్యాధిలో పడ్డాడే!"

"దరిద్రుడు"

అవును "పాతికేళ్లకేమెట్ట వేదాంతి!"

"పాపం!"

"ఏంచేస్తాం?"

కర్మ.

అంతా కర్మసిద్ధాంతంలోనే వున్నావు పాపం!

"ఏంకర్మ పట్టనుందో!"

"పట్టింది."

"చెప్పిచూడకపోయావా?"

"అంతాఅయింది."

అయితే—?

వాడి శుష్కవేదాంతగోలలో విరక్తి హృదయంలో మన మాటలు ఎక్కడ వినిపిస్తాయి— ప్రేమంటే పిచ్చి మోహమని, అదొక జబ్బు అని నిర్వచనం చేస్తాడు!

"మరి భార్య సంగతో"

'పెండ్లికాలేదు!" (నవ్వుతూ)

"పెండ్లికాలా? అయింది అన్నాడే"—

అవును అయింది "విరక్తే అతని భార్య అట"

ఓహో!

వెధవ "పోనీ చచ్చు పీనుగ."

"అవును వాడి గోలెందుకులే? మనం సుఖంగా వుంటే చాలదూ? బహుశః ఏ ముసలి

తాచపీనుగ ఏమైనా వుపదేశించి వుండునా? అని అనుకుంటూ. "ఏమిటి విచారిస్తున్నావు" అన్నాడు యువకుడు.

ఆ, "వాడి గోలంతా వినేగతి పట్టినందుకు."

"మరి మీా తమ్ముడేగా?"

తమ్ముడు! అసలువాడికి యీా ప్రపంచం మీాద అసహ్యాం రోత పుట్టింది.

అంత చిన్న వయసులోనే! అసలు అది వాడి ఆచార అలవాటూ-ప్రిన్సిపులు కూడానా?

వట్టి ఛాదస్సుడు!

'మరి వాడిగతి అంతేనా?"

"మరేమన్నా చేయాలనుకున్నావా? వినేఘటంకాదుగా!"

"అసలు వాడు మొదటనుంచీ ఒక నిశ్చయానికి రాడు. వేదాంతగాధల్తో కాలంగడుపుతున్నాడు. కల్పితవేదాంత, సిద్ధాంతాల్తో కుల్లుతూ మాయమర్మాలు తెలిసికోకుండా కాలం గడుపుతున్నాడు."

"మరి ఆ కల్పితమాయ మర్మాలు వాడిముందర బ్రద్దలు కొట్టక పోయావు.

వింటేనా? చెప్పడానికి. అంతా దేవుడే వ్రాసాడుఅంటాడు.

మరి చేసికున్న పెళ్ళాన్ని ఏంచేస్తాడు?

ఆభయమే పట్టుకుంది. స్త్రీని ప్రేమించడం పాపమంటాడు. జన్మే ఒక దుఃఖం అంటాడు.

అందుకా... "పిచ్చివాడా! బ్రతికినన్ని దినాలు హాయిగ సంతోషంగా బ్రతకాలని చెప్పకపోయావూ."

వాడివేదాంత బుర్రతో మీా రసికత్వం ఏం ఎక్కుతుంది.

చోరవుచేసికొని సాహసంతో ఏద్రైనా చెప్పవస్తే ఏమిటీపాడుగోల? ఎప్పుడువదుల్తుందో యీా పాడు పీడ అంటాడు. అదిగాక ఆ కాస్త సుఖానికి నా పుణ్యమంతా పాపమయంగా చేసికొని రౌడవాది నరక కూపంలో పడిచచ్చేదా అంటాడు అనుమానగ్నితో. అని అన్నాడు వ్యర్థమూర్తి.

పాపం ఆ నరకపాపమే అతని ఆశను ఆరికట్టుతూంది. కోరికను ఆటంకపరుస్తూంది

పిచ్చివాడు! ఛాదస్సం. అసలు సృష్టిలో ప్రతి జీవి సుఖాన్ని ఆసిస్తుంది. సౌఖ్యం కోసం వెదుకుతుంది. కాని దేవుడున్నాడని పాప ముందని యముడున్నాడని చిత్రగుప్తుడు మనం చేసే పాపాలన్ని వ్రాస్తాడని ఏవేవో పుస్తకాల్లో వ్రాస్తే యీా సనాతన మహానుభావులు చదివి నమ్మి అక్షరాల ఆచరణలో పెట్టున్నారు. మరి యీా శునకత్వంలో జడత్వంలో యీా నీచత్వంలో సంకుచిత క్షుద్రత్వంలో సనాతనత్వంలో యీా స్వార్థాశయుల్కి నీతిపరులనీ చెప్పకొనే పెద్దమనుష్యులకి అర్థంకాదు. లేకపోతే మానవ కల్పితాన్ని కప్పి దేవుడు వేదాల్ని సృష్టించాడని బ్రహ్మముఖంనుండి వెలువడిందని వేదాంత ఉపన్యాసాలు... అసలు అంతా మన క్షేమం కోసం (అందులో పురుషుల స్వార్థంకోసం ఎక్కువగా) ఏర్పర్చుకొని వినియోగిస్తూ స్త్రీలమీాద స్వైరవిహారం సల్పుతానికి సృష్టించుకున్న నియమనిబంధాలు అంతేకాని ఏ దేవుడూ మన పురాణాలు-వేదాలు సృష్టించలా లిఖిత పూర్వకంగా. కాని,మనుష్యుడు అలావాటినే పట్టుకొని వ్రేలాడుతూ"నేను మారను—నా సిద్ధాంతాలు మారవు అంటే కాలవాహినికి ఎదురీదినట్టే" తరతరాల వంశపారంపర్యగా అల్ రావాలని అనుకొనడంలో అతి తెలివి అర్థంకాలా, లేకపో

తే దేవుడికి యీ క్షుద్రకార్యాలమీ దేనా పని- అయినా దేవుడు దయగలవాడు ప్రేమమయుడు కదా మరి. అలాంటప్పుడు స్త్రీ పురుష సహజ ప్రేమ వాంఛల్ని చంపుతాడూ? ఆ కరుణామయుడు! సుఖంవద్దు అంటాడూ! దానిలో పాప ముందంటాడు—పెళ్లాన్ని తీరని కోరికల్లో చావమంటాడూ! అంతామిథ్య. వట్టిది. బూటకపు వ్రాతలు. కుతంత్రాలు అంతే! లేకపోతే యముని దగ్గర లెక్కలగుమస్తా చిత్రగుప్తుడికి ఎవడేమి పాపం చేస్తుందీ లెక్కించేదేనా పని. వేరేపని లేదు. యిన్నికోట్ల జీవుల పాపాల్ని పుణ్యాల్ని లెక్కిస్తానికి ఎవడితరం? అసలుపాపాలు అంటే ఏమిటి? వాటిని కనిపెట్టడంకన్న అసలు కనిపెట్టితే వచ్చేలాభం ఏమిటి? ఇదంతా మనం సృష్టించుకొన్న భావాల్తో వ్రాసిన చెత్త చాదస్త పురాణం అంతే.

''అంతేనా'' అన్నాడు వింటూాన్న ముసలాయన స్తబ్ధుడై.

మరికాక! నిజంగా ఒక్కమాట విను. ఆత్మవంచనకంటే వేరే పాపంలేదు—కట్టుకున్న భార్యని తన తోడునీడని అర్ధాంగిని కష్టపెట్టడం కంటే వేరే యితరత్రా పాపం నాస్తి అన్నాడు యువకుడు.

మరి పాపం అంటున్నావే? పాపమనేది యింకొకటి వుందన్నమాట—అయితే పెళ్లాన్ని సుఖపెట్టే పుణ్యం వుంటుంది అన్నమాట అన్నాడు ముసలి.

చచ్చాంరా బాబు! నేను అన్నమాట మళ్లీ నాముఖాన్నే అన్నాడు! చర్చ చాల దీర్ఘంగా పోతుందీ ఆయాసంతో. సరేకాని మీ తమ్ముడు సంగతేమిటి అన్నాడుముసల్లీ.

''పోనీ ఆ వెధవజోలి ఎందుకు? చచ్చి నాపోను. వీడు పోవలసినోడి'' కర్మ! అన్నాడు.

'ఇప్పుడు ఎక్కడా వుండేది వారం రోజులనుంచి కనపడేది లేదు' అన్నాడు.

'ఎక్కడ ఏడుస్తున్నాడో నాకు తెలియదండి' అన్నాడు.

'వాడి పెళ్లాం ఎక్కడుంది?'

బాబూ! ' వాడివూాసెత్తకు. క్షమించాలి. వస్తా'నని లేచాడు.

...............

ఇంతలో

'ఏమండోయ్ మీకు వుత్తరం వచ్చింది' అన్నాడు యువకుడు.

ఎక్కడనుంచి ?

'బెజవాడనుంచి'

ఆ వెధవది కాదు కదా?

చూడండి

'...............'

అయ్యో! చచ్చిపోయాడు మా తమ్ముడు అని కన్నీరు కుక్కుకున్నాడు.

చచ్చిపోయిన వాడిమీద వున్న ప్రేమ కరుణ బ్రతుకున్నప్పుడు చూపరు యీ ప్రజలు. పోనీ అయిపోయిందానికి ఏడ్చినా లాభంలేదు. చచ్చిపోయిన పెదాలు మరిమాట్లాడవు. గతంనాస్తి. కర్మ అనుభవించాలి ! తప్పుతుందా ? అని ఓదార్పుమాటలు రెండు విసిరాడు.

అంతటితో కొంచం గుండెనిబ్బరమయింది.

—కాని మరి ఆ అమ్మాయి గత్యంతరం ఏమిటి? అన్నాడు.

'ఏంచేస్తాం నెత్తిని ఒక గుండ్రాయి వేయాల్సిందే' అన్నాడు ముసలివాడు.

'పాపం! వయసుపోవున్నపిల్ల' అన్నాడు నిట్టూర్పుతో యువకుడు.

'ఏంచేయడం కర్మ, Fate' అన్నాడు.

'సీతలకాయి—యింకో పెండ్లి చేస్తే పోతుంది అన్నాడు.'

'పరువు ప్రతిష్టలు వూడిపోతాయి' అన్నాడు మూలుగుతూ.

అంతమాత్రానికి వూడిపోయేవి అవి ఎలాంటివిగా వుండాలి. కాని మీకు వూడిపోతే చేసికున్నా వాళ్ళకో అన్నాడు వికటంగా! యువకుడు.

అంతేకాదు. యౌవనంలో వున్న అందంగల వితంతువుకు వివాహం చేయకపోతే ఏవ్యభిచారిణో అయితే అప్పుడు నీవన్న పరువు ప్రతిష్టలే కాదు! నీకుటుంబం అంతా వూడ్చుకు పెట్టుకు పోతుంది.

ఆఁ అన్నాడు భయంతో.

నిజం!

'అయితే మా తమ్ముడి చావుతో వాడి దుర్నడతవల్ల కొనవూపిరితో వున్న కీర్తి కాంత వాడిపెళ్లాం పెళ్ళితో సర్వనాశనం కానివ్వండి. ఎవడికో అంటగట్టండి మీయిష్టం అన్నాడు కర్మవిధి! తప్పదు.'

'ఎవరికో ఏమిటి మన కాలేజి విద్యార్థి వున్నాడుగా.'

ఎవడా విద్యార్థి?

హరిజన సోదరుడు.

'పాపంకదూ'

'పాపం లేదు పుణ్యం లేదు. కావల్సింది అనుకూల దాపంత్యమేగా.' ఇంతకూ కర్మలావ్రాసి వుంటె ఆవ్రాత తప్పించే దెవరు?

'మరి ధర్మంకాలిపోదూ?' అన్నాడు ముసలి.

'ధర్మంకాలితే మనకేమి?' చలోక్తినవ్వుతో అన్నాడు యువకుడు.

ఎవ్వరో నవ్వుతున్నారు. ఇట్లా జరిగింది ఆనాడు సంభాషణ. (సంతోషంతో తెర)

